# దాచలేని హృదయము

శ్రీ ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

'అంతకసురుకుంటావే పిల్లలంటే. నీ పిల్లాడవుతే అట్లా అంటావు'

'నాపిల్లాడేమిటి, నీ పిల్లాడేమిటి ఎవడైనా అంతే'

'ఆ...చూస్తాగా'

'ఏమిటి చూసేది, మొదటినుంచి నాకు పిల్లలంటే అసహ్యము. వాళ్ల యేడుపు చూసినా, వాళ్ల మారాము చూసినా–'

'ఏ యేడుపు లేకుండా, యే మారాము లేకుండా యింతవాడయ్యావు గామాలు'

'అదంతా అనవసరము. నాకు పిల్లలంటే యిష్టము లేదని చెప్పా. అంతే'

'నీ మాదిరిగానే మా అమ్మావుంటే నీవని కనిపించేది.'

'ఏం వుంటే, నేను వుండి దేశాన్ని వుద్ధరిస్తున్నానా.'

'ఏమిటా మాటలు, అందరూ దేశాన్ని వుద్ధరించేవాళ్లే అయితే, యింక వుద్ధరింపబడేవాళ్లెవరు.'

'అందువలన కొంతమంది అప్రయోజకులు వుండాలంటావన్నమాట.'

'నేననే దేముంది. కనిపించటంలా.'

'ఏడుస్తున్నాడు. తీసుకువెళ్లు అవతలకు. వ్రాసుకోటానికి వీల్లేకుండా, ఎప్పుడు చూసినా పిల్లలయేడుపే పీడ.'

'ఏమిటా నోటితొందర. పిల్లలు యేడవకపోతే...'

'అవున్లే. నువ్వంతేమాట అంటావని నాకు తెలుసు. ఇక్కడనుంచి, తీసుకెళ్లు అవతలకు.'

'సరేలే నేను వెళ్తున్నాగాని, వీణ్ణి తీసుకో'

'ఏమిటా ఎగతాళి. పిల్లవాణ్ణి తీసుకెళ్లమని నేను చెపుతుంటే, వాణ్ణినాదగ్గర వుంచి పోతాననటా వేమిటి. పెద్దదానివి యేమీ అనలేకుండా వున్నాకాని...'

'అనే దేమిటో అను, మా నాన్నగారి చేత యింతవరకు మాటలుపడనే పడలా. నీ చేతనా పడతా'

'వాదన అనవసరంగా పెంచక. నువ్వు పిల్లాణ్ణితీసుకెళ్లు.'

'ఏమిట్రా అంతచిరాకు... చూడు చెయ్యిచాచి యెట్లా పిలుస్తున్నాడో మామయ్యను'

'అడుగో పాపాయిపడ్డాడు....'

'ఓహో! నీ కొడుకనా...'

'నా కొడుకేంగాదు——శకుంతల కొడుకు'

'సరేలే, యెవడైతే, మొత్తంమీద పిల్లాడు పడ్డాడు అనేధ్యాస, ప్రేమ వుందన్నమాట'

'పడ్డాడు అని చెప్పంగానే ప్రేమ అంతా కొట్టుకు పోయిందేమిటి...అడుగో.. వాడు కూడవస్తున్నాడు...వెళ్లు...నువ్వు'.

'ఓహో నీ కొడుకుకూడ జారిపడతాడని నన్ను వెళ్లమంటున్నావు.'

'పడతాడనికంటె, యేడుపు ప్రారంభిస్తాడని...'

'మామరా... యెట్లా నవ్వుతూ వస్తున్నాడో. పరాయివాళ్లన్నా యెత్తుకుంటారుగాని నువ్వు కదలవేరా.'

మాట్లాడడు.

'ఏమిటి ఆలోచిస్తున్నావు... మాట్లాడవే... నేను మాడ్లసే అవతలకు వెళ్లతాలే. నువ్వెత్తుకో'

'నాకు యిదేగొడవ. ఓస్నేహితుని సంగతి జ్ఞాపకంవచ్చింది. అది ఆలోచిస్తున్నా.'

'ఎక్కడికి వెళుతున్నావు... ఎంత రాతిగుండెరా– అరె–వాణ్ణి విదుల్చుకు పోతున్నావే ... ఏపవకమ్మ ఏపవక... తాత తాత అంటున్నాడు వచ్చిరాని మాటలతో. ఎంత ముద్దొస్తున్నాడో చూడు. పిల్లలో పిల్లలో అని యెంతోమంది అఘోరిస్తుంటే, పండంటిపిల్లాణ్ణి, యెత్తుకోమని వస్తుంటే, విదుల్చుకు వెళ్లటానికి నీకు చేతు లెట్లా వచ్చినాయిరా.'

కన్నీళ్లు కార్చుకుంటూ సత్యంగాడో చూటాడు. వీధిలో అన్నకొడుకు కనిపించాడు. బాబాయి బాబాయి అంటూ వెంటపడ్డాడు. వందుచివరిదాక వెళ్లినతర్వాత వక్కసారి వాణ్ణి యెత్తుకుని ముద్దులాడి, యిన్ని బిళ్లలుకొని పెట్టాడు. కొన్నికొన్ని జేబులోకొన్ని వేసుకొని వాడు యింటికి వచ్చాడు బాబాయి బిళ్లలు బాబాయి బిళ్లలు అంటూ.

ఎవరు కొనిపెట్టారమ్మ అని [illegible] అడిగింది.

'బాబాయి కొనిపెట్టాడు. ఎప్పుడూ అంతే, నాకు, తమ్ముడికి, రాముకి, బిళ్లలు, కారప్పూస కొనిపెడుతూవుంటాడు. ఎవరితో చెప్పద్దంటాడు. నువ్వెవ్వరితో చెప్పద్దత్తా. నన్నుకొప్పడతాడు బాబాయి అన్నాడు.

ఇంతలోకి మళ్లీ సత్యం యింట్లోకి వచ్చాడు, ముగ్గురు పిల్లల్ని విదిల్చుకుంటూ.

'ఏరా స్నేహితుడు కనిపించాడా'

'ఏదో కనిపించాడులే'

'ఇంకా కొసిని బిళ్లలు తీసుకురాకపోయినావు యింట్లోయింకా పిల్లలులేరు'

'బిళ్ల లేమిటి!'

'రఘువు కొనిపెట్టావని చెప్పాడులే'

'ఈ పిల్లలతో యింతే, నేను అర్జంటుగా పోతుంటే వెంటబడి యేడుస్తూ నాతోయెందుకు వెధవపేచీం అని యిన్ని బిళ్లలు పడేశా, పోతాలేము యింట్లోకని వీడుకాస్త వీళ్లందరికి చెప్పాడు గామాలు... పో అవతలకి'

వులిక్కిపడ్డాడు.

'నీ కేమొచ్చిందిరా అంతకసురుకుంటావు. బిళ్లలు పెట్టకపోతే పెట్టకపోయినావుకాని'

సత్యం మాట్లాడలేదు.

'ఇక అన్నానికిరా యీగొడవయెప్పుడూ వుండేదేలే'

'అమ్మ, మేముకూడ వస్తాము అన్నానికి.'

'అప్పుడే రెండోసారి వేళ అయింది. మీకూ పెడతారే రండి.'

'నేను యిప్పుడు అన్నానికిరాను, వీళ్లందరికీకాని. ఎప్పుడు భోజనానికి వచ్చినా వీళ్లు తయారు'

'మీరు వస్తే బాబాయి అన్నంతినడటకాని, ముందరమామయ్యకు పెట్టిన తర్వాత మీకు పెడతాన్లే'

'వద్దు వద్దు. ముందర వాళ్లకువెట్టు. తర్వాతే నేను తింటాన్లే నాకేం తొందర లేదు'

అందరి భోజనాలు అయినాయి. సత్యం

# సీసాలో గాలి

(11-వ పేజీ తరువాయి)

ఒక్కొక్క పాలికాపు ఒక్కొక్క పాత విగ్రహంలా ఈనాడు నా కళ్లెదుట నిలబడుతూ వున్నాడు! బూరారామన్న, ఎర్ర కృష్ణుడు, ఆళ్ల నర్సయ్య, దాడి రుద్రయ్య, అతగాడి అన్నో తమ్ముడో మహాలక్ష్మి, సూరిశెట్టి కొండయ్య, ఎల్లపు సోమన్న, రాజన్న, నూకయ్య, హాతికంశెట్టి గంగయ్య, కామయ్య, మరిడయ్య, తిరపయ్య, ఆడారి వెంకన్న, ఈ రామమూర్తి, మజీన్నీ తోట దగ్గర కావలివుంటే అప్పుడు, ఏతాం తోడుతూ నూతిలోంచి పాడే కిల్లాడి పాలుపితికే గోవిందు, గాదెలదొడ్డి తుడిచే మాలది పార్వతి, ఒకరేమిటి అనేకమంది ఇరవై నాలుగు గంటలూ రోజూ యజమానుల చెప్పు చేతల్లో మెలగేవారు. వాళ్ల భార్యల్లో, తల్లుల్లో, అప్పచెల్లెళ్లో, ఎఱ్ఱమ్మ అని, కన్నమ్మ అని, ఒక నలభైమంది అమావాస్యకు పున్నానికి తట్టలేసుకు జీతం గింజలు పట్టుకుపోవడానికి గాదెబడ్డీ మెట్ల నుండి, వీధి మెట్లదాకా లోగిల్లోంచి నడచి వెళ్లి తాళాలు తెమ్మంటూ వుంటే వాళ్లు ఇంట్లోవాళ్లా బయటివాళ్లా అని అనిపించేది.

"ఇప్పుడేం చేస్తున్నావు?" అని ఒకసారి వెంకన్నను అడిగాను. "ఏముంది బాబూ! నాయనగారు పోయాక ఏదుంతేల కొనుక్కొని సొంత వ్యవసాయం చేసుకుంటూ వున్నాను. కాని స్వతంత్రం వచ్చాక మన దేశం ఎంతగా బలుపు తిండితింటూ వుందో నాలాంటి, తంతుగరణే అయిపోయింది" అన్నాడు. "బండి వుందా?" అన్నాను. "ఉందిగాని పోలుగర్ర విరిగిపోయింది" అన్నాడు. "ఎడ్లు?" అన్నాను. "అవీ వున్నాయిగాని రెండింటికీ గాళ్లు తగిలాయి" అన్నాడు. అతని ముఖంవంక చూస్తున్నా గదా నాకంటె ముసిలివాలకంతో నెరిసిన జుత్తుతో మీసంతో కనిపించాడు!

సీసాకేసి చూచాను తిరుగ. ఇంకా గాలి పూరించుకునే వుంది-సంతల్లో నుగాలీల దగ్గర కొన్న గిత్తలుండేవి. మజీన్నీ దుక్కిటెద్దులు ఇరవై కాళ్ల వుండేవి. పోతులు పదిహేను కాళ్ల వుండేవి, ఆవులు పది, గేదెలు అయిదు వుండేవి. పోతుల్లో ఒక జతబొబ్బిలి పోతులు! ఆవుల్లో ఒకావు పడమటావు! గేదెల్లో ఒకటో రెండో గడిడి గేదెలు! బళ్లు మూడుండేవి. నాగళ్లు మువ్వైయుండేవి. ఇవిగాక నెలసుగాను గుమ్మెనం వుండేవి. గుగ్గిళ్లదాలి వుండేది కుడితి గోలెలుండేవి అయిదు. మజీన్నీ నట్టింట ఎక్కడ చూచినా ఉల్లిపాయలు, పెల్లపచ్చులు, పెలుగుచట్టిలు, నేతిముంతలు కనుపండువుగావించేవి. పాకుండలు, అర్సెలు, మినపసున్ని మా పొట్టలకు తెల్లారేసరికి నిత్య నైవేద్యాలు. మల్లెపందిరి వొకటుండేది! అది ఎన్ని మొగ్గలు తొడిగేదో చెప్పలేను ఫాల్గుణంనుండి ఆషాఢందాకా ఏమేటా! దేనికైనా కరువు కాటకం ఒకప్పుడు కానుంటే ఒకప్పుడైనా వుండేదేమోగాని ఆ తీగెల నాకు దూసినంతనే మొగ్గ తొడగడానికి ఆటంకమేమీ వుండేదికాదు. అలాగ్గానే శీతాకాలంలోని చేమంతి మడిని గూర్చి తలపోసినా! దాని పువ్వులు దండలు దండలుగా గుచ్చబడి మకొక్కటికి కోరుకొండలోని శ్రీరంగనాయకులవారి మెడ నలంకరించినప్పుడు తప్పకుండా అనిపించేది. ఆ స్వామివారొక్కరే ఆ దండలయొక్క పసిమికి తూకానికి తగినవాడని! కాదా పీతాంబరధారి!

—ఊపరి ఊరగాయలు పెట్టవలసుంటూ వస్తే, అట్టే లేదోట కవుల్దార్ గొల్లకోటి సుబ్బయ్య హవల్దార్లా వచ్చి పెద్దకత్తి పీటమీద కూర్చుని, భద్రయ్య చెలకలోని పీకే పీకెతూగే ఊరగాయల మామిడికాయలను తరిగేసేవాడు పూటన్నర! ఊరగాయల గూనలు ఒక వీధై యుండేవి చిన్నా పెద్దా, చిట్టటుకుమీదనీ, పెద్దటుకుమీదనీ, గూటిలోననీ, అడ్డంగోడమీదనీ! వదేళ్ళనాటి పాతచింతకాయ పచ్చడికూడా ఒక్కొక్కకుండ అడుగున పెంకు నంటిపెట్టుకు పైకితీస్తే రాణిసేది- "ఎందుకు లెండి, కుండ పగులగొట్టకండి!" అని అడిగినవాళ్లు గోంగూరపచ్చడితోనో, తొణుకుముక్కల్లోనో తృప్తిపడి వెళ్లిపోయేవాళ్లు-మా పెద్ద మేనత్తగారి వూరినుంచి కన్నప్ప, మా చిన్న మేనత్తగారి వూరినుంచి గంగన్న ఎప్పుడైనా వచ్చేవారు. వచ్చినప్పుడు వాళ్లు తప్పకుండా మొదటివాడు గోధుమలమూట రెండవవాడు తేనెపాకం తెప్పాళా పట్టుకువచ్చేవారు. ఎందుకు? మావాళ్ళనుండి పొగాకు గరపాకో పదిచట్టలు పట్టుకుపోవడానికో, అరటిగెలలు బరువైనవో రెండు తీసుకుపోవడానికో!

సీసావంకకు చూచాను. ఇటూ అటూ పరకాయించాను. ఇంట్లో వాళ్ళందరూ నిద్రపోతూ వున్నారు. సీసాలో గాలి అలాగే వున్నట్టుంది. "ఓ! ఈ గాలి ఎలా పోతుంది. ఈ సీసాలోనుంచి?" అని నిమీలితాక్షుణ్ణై యోజించసాగాను. "నేను ఆ సీసాలోకి నా ఊపిరి వదిలేస్తేతప్ప అందులో కెక్కినగాలి స్థలాంతరం కానేరదు" అని సమాధి విచింతనానికి వచ్చాను.

అయితే నేను నా ఊపిరి ఆ సీసాలోకి వదలిన వెనుక ఆ సీసాకు బిరడా వేసేవారెవరు? రెండూ ఒక్కసారిగా జరిగేదెట్లా? "జరుగనేరవు! జరుగనేరవు! నా గాలి ఏ సీసాలోకి ఎక్కబోదు" అని అనుకుంటూ నిద్రించాను.

తెల్లారి చూచేసరికి సీసా మంచం క్రిందకు జారిపడి ముక్కలై వుంది. బిరడా బెండుదేనా! వీధిలోకి తుడిచివేయబడిందో దానంతటదే ఎగిరిపోయిందో, మరి కనిపించలేదు. ★

---

తనగదిలో కూర్చున్నాడు. ఏదో వ్రాస్తున్నాడు. 'కడుపుతీపి' అని వ్రాశాడు. కొట్టేశాడు. 'కన్నకడుపు' అదీ కొట్టేశాడు. 'పిల్లలంటే' అది కొట్టేశాడు. పిల్లలమీద ఓ కథ వ్రాద్దామని, తన ప్రేమ ఆ కథ ద్వారా తెలియచేద్దామని 'పాపాయి' అని వ్రాశాడు. బాగానేవుంది శీర్షిక అనుకున్నాడు. ఇక వ్రాయటానికి కలం కాగితంమీద పెట్టాడు. మేనల్లుడు, కొడుకు గదిలోకి వచ్చారు, మూడు, నాలుగేండ్ల వాళ్లు యిద్దరూ. అటు ఇటూ చూశాడు. ఓ సారి సావిట్లోకి వెళ్లి చూశాడు. అక్కడ యెవరు లేరు. గబగబవచ్చాడు. ఇద్దర్నీ చెరో చంకన యెత్తుకొని హృదయానికి హత్తుకున్నాడు. 'రఘుకు బిళ్లలు కొని పెట్టానని కాదూ, మీకుకూడా కావాలన్నారు. మంచి మంచి మిఠాయిలు, కారప్పూస, బిళ్లలు, కొనిపెడతాగాని ఎవ్వరితో చెప్పకండి చెపితే కొనిపెట్టను.' అని వాళ్లిద్దర్నీ కౌగలించుకొని ఆనందసముద్రంలో మునిగి వున్నాడు.

'రఘును యెత్తుకోవటం చూడక పోయినా, వీళ్లిద్దర్నీ యెత్తుకోవటమన్నా చూస్తున్నా లేరా. ఎన్నాళ్లుదాస్తావు' అంది అక్క, కిటికీ చువ్వల్లోంచి తొంగిచూస్తూ. ★

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి